వదాన్యత

"మారుతి"

ఆ ఆఫీసు పేరేమిటో ఎవరయినా నోరు విప్పి చెబితేనే తప్ప తెలీదు. బోర్డు కూడా ఏమీ కట్టి ఉండదు బయట "నో వేకన్సీ" శేకు తప్ప.

అందులో పనిచేసే జీవాలు పదిన్నర కాకుండానే గృహప్రవేశం చేస్తారు. అయిదుగంటలకల్లా బిల బిల్లాడుతూ బయట పడతారు. పసిబిడ్డకు పాలపీకలు తీసుకెళ్ళాల్సిన వాళ్ళు, కొత్త పెళ్ళాలకు పూలు తీసుకు పోదల్చుకున్న వాళ్ళు, ఇంట్లో నిండుకున్న బియ్యపు డబ్బాను భర్తీ చెయ్యడానికి తాపత్రయపడేవాళ్ళు బజారువేపు నడిచిపోతరు జేబులోని డబ్బులు తడువుకుంటూ.

ఆఫీసు వదలగానే ఎటూ వెళ్ళకుండా సరాసరి యింటికేవచ్చి సినీమాకు తీసుకు వెడతానని ఆ ఉదయం యిల్లాలికి మాట యిచ్చిన జీవుడు మాత్రం-ఆఫీసర్ల చేత తిన్న చివాట్లన్నీ అక్కడే దులిపేసుకుని, యింటి ముఖం పడతాడు.

సోమశేఖరం రెండున్నర సంవత్సరాలు సర్వీసుగల కిందతరగతి గుమాస్తా. గృహస్తై అయిదేళ్ళయినా కాకుండానే ముగురు పిల్లలు 'నాన్నా' అంటూ వచ్చారీ ప్రపంచంలోకి. ఇంట్లో మూడు యింక్రిమెంట్లు వచ్చినా ఉద్యోగంలో మాత్రం ఒకటికూడ రాలేదు. ముక్కుకు సూటిగాపోయే మనిషి గనక ప్రమోషనుగాని, యింక్రిమెంటుగాని వచ్చే ఆశలేమీ లేవు యిప్పట్లో. అయినా చలించడు శేఖరం.

చాల అభిమానంగల మనిషని అతని పోకడలనుబట్టే తెలుస్తుంది. తనమీదకు ఒక్కమాట రానివ్వడు. వచ్చిందా-అన్నవారి ముఖానే సమాధానమిస్తాడు అవతలివాడి అంతస్తుకూడ ఆలోచించకుండా. 'ఈ రోజుల్లో అది లాభం లేదురా ఫ్రెండూ' అని రాజు లాంటి మిత్రులెవరయినా అంటే, "వీళ్లు ఏం వాగితే అదల్లా పడాలా మనం! వీళ్ళ యింటిదగ్గర పనిచేసే జమాన్లనుకున్నారా" అనేస్తాడు.

"ఆఫీసర్ల స్వభావాన్నిబట్టి సరిపెట్టుకు పోవాలిరా బ్రదర్" అంటే "ఏం? మనల్నిబట్టి వాళ్ళెందుకు పోగూడదు," అంటాడు పెంకెగా.

"ప్రపంచానికి విరుద్ధంగా...అందరూ ముందుకునడిస్తే నువ్వు వెనక్కునడుస్తానంటే ఎలా ఒప్పుతుందిరా."

"అయితే రావులాగా కాకాపట్టడం నేర్చుకోమన్నావా" అని హేళనగా నవ్వేస్తాడు.

ఆఫీసులో పనిచేసే అందరిలోకి సోమశేఖరం తలబిరుసువాడని ఎంత కొత్తగా వచ్చిన ఆఫీసరుకయినా మొదటి పరిచయంతోటే తెలిసిపోతుంది. అతనితో మంచిగా ఉండే అధికారి ఒకడూ లేడు. అందుకనే అతనికి రోజూ పదిన్నరనుంచి అయిదు గంటలవరకు 'సిట్, స్టాండ్' వ్యాయామమే.

కాగితంమీద కలంపెట్టగానే "సార్! అయ్యగారు ఏడువందల అరవయి అయిదు ఫైలు తీసుకురమ్మంటున్నారు." అంటూ వస్తాడు సూపరింటెండెంటుగారి జమాను. ఆ ఫైలు వెతికి తీసుకువెళ్ళి అడిగినదానికి సమాధానం చెప్పివచ్చి కుర్చీలో కూచోగానే "సార్, పర్సనల్ రిజిష్టరు, రన్నింగ్ నోట్ ఫైలు తెమ్మంటున్నారు మేనేజరుగారు" అంటూ పిలుపు. వెళ్ళినప్పుడల్లా పెన్సిలుతో వెయ్యాల్సిన రూళ్లు యింకుతో వేశావనో, అట్ట నలిగిందనో ఏదో వంకపెట్టి "యూస్‌లెస్, స్టుపిడ్" లాంటి ఆశీర్వచనాలు తగుల్తాయి.

"థాంక్ యూ" అని నిర్లక్ష్యంగా వచ్చేస్తాడు తన సీట్లోకి. కూర్చున్న మరో నిమిషంలో యింకోరి దగ్గరనుంచి పిలుపొస్తుంది. వెళ్ళంగానే ఆశీర్వచనం.

నెలకొక ఛైనాచార్జి మెమో వస్తూంటుంది. వార్నింగులు, సెన్సర్లకు శేఖరంలాంటి వాళ్ళకోసం ప్రత్యేకం ఒక గుమాస్తాను వేశారా ఆఫీసులో.

* * *

ఆవేళ ఆదివారం. మధ్యాహ్నం ఒంటి గంటకు సూపరింటెండెంటు ఆఫీసరుగారింటి ముందు గుమాస్తా రావు నుంచున్నాడు. చేతులో ఫైళ్ళకట్టలో అతివినయంగా గేటు యివతలనుంచే పిల్చాడు 'సార్' అని. వినయం, విధేయత, గౌరవం, ప్రేమ ఉట్టిపడుతున్నాయాపిలుపులో.

అయ్యగారింట్లో పిల్లల గుడ్డలు పిండి బుజానవేసుకుని ఆరవెయ్యటానికి వచ్చిన జమాను రంగడు, 'అయ్యగారు యిప్పుడే పడుంవాల్చారు' అన్నాడు రహస్యంగా, పెద్దగా అంటే ప్రమాదం అన్నట్టు.

"బయట ఎండగా ఉంది. మైలున్నర నడిచివచ్చాను. గేటుతీస్తే ఆ గోడ నీడన కూచుంటా" అని దీనంగా అడిగాడు.

దసరా మామూలు రూపాయి అడగగానే యిచ్చాడు రావు. అది జ్ఞాపకం ఉన్న రంగడు మెల్లిగా గేటుతెరిచి రావును లోపలికి రానిచ్చాడు. రావు మెట్లమీదనే గోడ కానుకుని కూచున్నాడు. రంగడు తన పని మీద వెళ్ళిపోయాడు.

వరండాలో ఒక పేముఉయ్యాల. అందులో ఆఫీసరుగారి మూడేళ్ళ ముద్దుల మనుమరాలు ఊగుతున్నది. అప్పటిదాకా ఊపుతున్న పేరమ్మ లోపలికి పోయింది అమ్మగారు పిలిస్తే. ఉయ్యాల ఆగిపోగానే అమ్మాయి దృష్టి మెట్లమీద కూర్చున్న గుమాస్తామీద పడింది. సన్నగా రాగం మొదలుపెట్టింది. "ఏయ్...ఊపు...ఊపమంటే ఊపవేం" అన్నది రావును చూస్తూ.

రావు కొంచెం తటపటాయించాడు. "ఎవర్రా బయట...పిల్లదాన్ని ఏడిపిస్తారు... ఊపండి" అని అఫీసరుగారు కేకేశారు.

రావు గజంబద్దలాగా నిలబడి కిక్కురు మనకుండా ఉయ్యాలదగ్గర కెళ్ళి ఊపేస్తూ నిలబడ్డాడు. ఇంతలో ఆఫీసరుగారు బయటకు వచ్చారు. రావునుచూసి ఒక మందహాసం చేశారు. దానితో రావు పరవశమయ్యాడు. ఆక్షణంలో అతనికి ఆఫీసరుగార్ని అమాంతం ఉయ్యాల్లో ఎక్కించి ఊపెయ్యాలన్నంత సంతోషంతో ఒళ్ళు మెలికలు తిరిగిపోయింది.

"పనిమీద వచ్చావ్!" అన్నా రాఫీసరు.

"చూడాల్సిన ఫైల్సు అర్జంటు వుంటేను తీసుకువచ్చాను సార్" అన్నాడు రావు కొంచెం తెప్పరిల్లుకుని.

అంతలోకే కోపంవచ్చింది శ్రీ వారికి. "దానికో వేళా పాళా లేదూ" అన్నారు, మొగం కందగడ్డలా చేసుకుని.

ఆధిక్యత

"మీరు... మీరే సార్...నిన్న...రేపు మధ్యాహ్నం తెమ్మన్నారు కంట్రాక్టర్ల ఫైలు, యింక్రిమెంటు ఫైలు, బిల్డింగు ఫైలు...' నొసట్టు ఒబీడియంటుగా అన్నాడు రావు.

"ఆల్ రైట్, కమిన్" అని లోపలికివెళ్ళి కుర్చీలో కూర్చున్నా రాఫీసరుగారు. రావు పాడ్ తీసుకెళ్ళి ఆయనముందు పెట్టి చేతులు వెనక్కి పెట్టుకుని నిలబడ్డాడు.

ఆఫీసరు ఒక ఫైలు తెరిచి "వాటీజ్ దిస్" అన్నారు. అంటే 'అది దేనికి సంబంధించిందో సమగ్రంగా చెప్పు' అన్నమాట. చదువుకోడానికి ఓపిక తక్కువ.

"అది యింక్రిమెంటు ఫైలు సార్... సోమశేఖరానిది ఈ నెల పది హేడో తారీఖు డ్యూ సార్".

"వాట్, సోమశేఖరం!...దట్ రోగ్!"

"అవును సార్! అతనే..."

"వాడి యింక్రిమెంటు సంవత్సరం స్టాప్ చేశాం కదూ!"

"సంవత్సరం అయిపోయింది సార్!"

"యింకా అతనిమీద చార్జెస్ ఏమీ పెండింగు లేవూ!"

"లేవు సార్!"

"ఎందుకు లేవు..."

ఏం చెప్పాలో తెలీక తికమకపడ్డాడు రావు. ఆఫీసరుగారి బుర్రలో వేరే ఆలోచనలున్నాయి. ఆయనకి సంవత్సరం కిందట సోమశేఖరం తనని ధిక్కరించి మాట్లాడిన సన్నివేశం జ్ఞాపకం వచ్చింది. "అంత తల బిరుసా! అంత నిర్లక్ష్యమా! మేనేజరు హెడ్ గుమాస్తా కూడ అతన్ని గురించి చెడ్డగానే చెబుతారు."

"రావుకుకూడ అవే ఆలోచనలు స్ఫురించినయి.

సోమశేఖరం తనని పదిమందిలోనూ యిన్సల్టు చేశాడొకసారి. ఆఫీసర్లతో పితూరీలు చెబుతానని, యింకా ఏమేమిటో నానామాటలు అన్నాడు. ఆ పరాభవం అతన్ని అప్పటినుండి వేధిస్తూనే ఉంది. కాని సోమశేఖరాన్ని చూస్తేనే భయం తనకి. వాడు తనంటే మరీ ఒంటి కాలిమీద వస్తాడు! గట్టిగా మాటలాడితే తంతాడు కూడాను! రఘూతో పేచీ పెట్టుకుని, వాడేదో అన్నాడని అమాంతం పిట్టగోడ మీదనుంచి ఎత్తి కిందకు వదిలిపెట్టాడు. రఘు వక్కు హూనం హూనం అయి చావు తప్పి కన్నులొట్టపోయి కొంపజేరుకున్నాడు. అలాంటి ప్రమాద మేదయినా తెచ్చిపెడతా డేమోనని తనకు భయం.

ఆఫీసరు ఫైలులో రావు వ్రాసిన నోటంతా సమగ్రంగా చదువుకున్నారు. ఒకక్షణం కనుబొమ్మలు చిట్లించి 'ఈ ఫైలు రేపు ఆఫీసులో పుటప్ చెయి' అని ఆర్డరు వేశారు.

ఏవిధంగా నయినా సోమశేఖరాన్ని శిక్షించి అతని యింక్రిమెంటు ఆపెయ్యడమే ఆయన పరమావధి!

* * *

సోమవారంనాడు ఒంటిగంటయింది. ఆఫీసరుగారు వస్తున్నారనడానికి చిహ్నంగా బంట్రోతువచ్చి గది తలుపులు తెరిచి ఉంచాడు.

ఆ చప్పుడు విని ఎక్కడివా రక్కడే మాట్లాడటం మాని కలానికి పని చెప్పారు పెద్ద సిన్సియర్ గా పనిచేస్తున్నట్టు. మేనేజరు గావుకేకలు మాని తగ్గుస్థాయిలో మందలిస్తున్నాడు తనతో పనిఉండి వెళ్ళిన గుమాస్తాను. ఒకపక్కనుంచి హాల్లో టైపు మిషన్ల మోత హోరెత్తిస్తోంది.

రానేవచ్చా రాఫీసరుగారు. కుర్చీలో సాంతం కూర్చోకుండానే కాలింగ్ బెల్ మోగించాడు. 'అరేయ్! రావును పిలూ...'

జవాను పదివేల మీటర్ల నడక పందెంలో ఆఖరికి నడిచేటంత వేగంతో నడిచి రావుకు ఆ హుకుం అందచేశాడు.

తనని ఎందుకు పిలుస్తున్నారో తెలిసిన రావు యింక్రిమెంటు ఫైలు తీసుకువెళ్ళాడు.

'ఏమిటది' అన్నా రాఫీసరు సహజ సిద్ధమైన కోపంలో 'ఫ్...ఫ్...ఫైలుసార్... యింక్రిమెంటు...

'ఒహో! అదా...యిలా యివ్వు' అని తీసుకుని ఓపక్కన పెట్టుకుని 'అరే సోమశేఖరాన్ని పిలూ ... సువ్వెళ్లు' అని ఏక కాలంలో రెండుఆజ్ఞలిచ్చారు.

రావు నిష్క్రమించగానే సోమశేఖరం ప్రవేశించాడు. సైకిల్ కట్టు కట్టిన తెల్లని గ్లాస్కో ధోవతి, బయటకు కనిపించే అండర్ వేర్, కట్ బనీనుమీద వేసుకున్న గ్లాస్కో లాల్చీ అచ్చం పదహారణాల ఆంధ్రుడి కళ ఉట్టి పడుతున్న దతనిలో.

'నీ పర్సనల్ రిజిష్టరు చెకింగుకు పెట్టేదా

మీరు ఎప్పుడు రుచి చూడని చాలా మంచికాఫీ...

స్టేన్స్ ఎర్రలేబిల్ ప్యూర్ కాఫీ మీకు కోరిన రుచి, బలము

నాణ్యతేగాక ఎన్నో శక్తుల కాఫీకూడ విక్రయిస్తున్నాము. ప్రతి ప్యాకేజీపై పేర్న్స పేరు చూచి మరీ కొనండి. సాటిలేని నాణ్యతకు అదే మీగ్యారంటీ దాని తాజాదనము చెడకుండా గాలి చొరనట్టు ½ పౌ. 1 పౌ. 3 పౌ. 7 పౌ. 14పౌ. & 20 పౌనుల టిన్నులలో ప్యాక్ చేయబడినది.

నేడే ఒక టిన్ను కొనండి. ఎర్రలేబిల్ ప్యూర్ కాఫీనే కోరండి.

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

డిస్ట్రిబ్యూటర్లు : కర్నూలు : మెస్సర్సు దాచమడుగు కృష్ణయ్య శెట్టి & సన్ జనరల్ మర్చంట్సు. కర్నూలు. ఫోను: నెం. 46.
డిస్ట్రిబ్యూటర్లు: ఆదోని: మెసర్సు ఎం. హెచ్. గుప్తా & కంపెని జనరల్ మర్చెంట్సు, పోస్టుబాక్సు నెం 8. ఆదోని.

Stanes
THE PICK OF THE SOUTH
స్టేన్స్ ఎఱ్ఱ లేబిల్ ప్యూర్ కాఫీ
ప్రతి యొక్కరు కొనదగు
చక్కని కాఫీ

యీ సారి అది ఆఫీసరుగారి మొదటి ప్రశ్న. సోమశేఖరం వేషధారణ చూడగానే ఆఫీసరు గారికి చీమలు పాకినట్టనిపించింది. బోడితల ఒకసారి నిమురుకున్నారు. అది కోపం రాబోతున్నదని తెలిపే సూచన. శ్లేష్మం అడ్డపడ్డట్టు సకిలిస్తే యుద్ధ ప్రమాదాన్ని తెలిపే సైరన్ అన్నమాట!

"ఇవాళ పదిహేనవ తేదీయేగా" అన్నాడు సోమశేఖరం నిర్లక్ష్యంగా.

"నాన్సెన్సు...ప్రతి మన్తూ ఫిఫ్టీన్త్ కంతా రిజిష్టర్సు పెట్టమని ఎన్నిసార్లు చెప్పాను, బుద్ధిలేదూ ... స్టుపిడ్ ...' అంటూనే బెల్ నొక్కాడు, జవాను హాజరుగా నిలబడ్డాడు.

"రావును పిలూ"

సెకండు వ్యవధిలో రావు ఊడి పడ్డాడు. చేతులో కాగితం కలంతో. కలం అదివరకే తెరిచి ఉంచుకున్నాడు రడీగా. "ఫ్రేమ్ చార్జెస్ ఆన్ హిమ్..." అని ఆఫీసరుగారంటుండగానే "దేనికి వ్రాలేదా...అర్జంటు కాగితా లున్నాయి రాసుకోవాల్సినవి" అన్నాడు సోమశేఖరం.

ఈమాటలకు పెట్రోలు పోసినంతగా మండిపోయిందిఆఫీసరుగారిఒళ్లు. ఆకోపంలో అతన్ని సస్పెన్షనులో పెట్టొచ్చుగాని దానికీకారణం చాలదు.

సమాధానంకోసం ఎదురుచూడకుండానే వెళ్ళిపోయాడు సోమశేఖరం.

"ఆల్ రైట్" అని ఒకసారి సకిలించి "అతని యింక్రిమెంటు, ప్రొబేషను యింకో సంవత్సరం యెక్స్టెండు చెయ్యి"

"సరేసార్" అని వెళ్ళిపోయాడు రావు.

* * *

"ఎంత అన్యాయంరా" అన్నాడు రాజు.

"ఘోరమైన దురన్యాయంరా" అన్నాడు నటేశం అంతకన్న వేరే పదజాలం దొరక్క.

సోమశేఖరం తాపీగా సిగరెట్ కాలుస్తూ "పీడిచ్చే వెధవ యింక్రిమెంటు డబ్బులు నేను కాల్చే సిగరెట్ల విలువ చెయ్యదు. ఎందుకురా అలా బాధపడతారు". అన్నాడు. అతనికి చీమకుట్టినట్టు కూడ అనిపించలేదు. అందుకు కారణం అతని ఆత్మాభిమానమే. ఎక్కడినుంచో కొండిశీకర్లా వచ్చిన అధికార్లచేత కూడా మాట పడటమా! అత్త ఒకింటికోడలే అన్న సంగతి మర్చిపోతారు పైఅధికారాలు రాగానే.

"ఆకాశరామన్న ఉత్తరాలు రాస్తేనో" అన్నాడు లింగమూర్తి.

"ఎవరికిరా" సందేహంగా అడిగాడు రాజు

"ఆఫీసరుగారి దివ్యసముఖమునకు"

"పుట్టిను బుద్ధి పుట్టినబుద్ధి పుడకలతో పోవాలిగాని యిలాంటివాటివల్ల మారుతుంద్రటా!" అన్నాడు నటేశం.

"మారితే మారకపోయినా తనని గురించి జనం ఎంత చెడ్డగా చెప్పుకుంటున్నారో అన్నా తెలుస్తుందిగా"—అని లింగమూర్తి అభిప్రాయం.

"ఏమని రాద్దామంటావ్?"

"అదంతా నీకెందుకు?...ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ దగ్గర పెట్టుకుని అయిదు అరఠావులకు తక్కువ కాకుండ తయారుచేసే పూచీ నాదీ" అన్నాడు లింగమూర్తి. అతనికికూడా ఆఫీసరంటే కడుపుమంటే. కానీ ఎప్పుడూ బయటపడటానికి సాహసించడు. ఎవరయినా నాలిక బుజాన వేసుకునిపోయి ఆఫీసరు చెవిన వేస్తారేమోనని భయం.

పిళ్ళ తంతుచూస్తుంటే సోమశేఖరానికి నవ్వొచ్చింది. వికవికనవ్వేశాడు. మంత్రాంగం చేస్తున్న మిత్రబృందమంతా క్వశ్చన్మార్కు మొగాలు పెట్టి యిటువైపు తిరిగారు.

"ఎందుకురా నవ్వావు" అన్నాడు నటేశం.

"మిమ్మల్ని చూస్తుంటే నవ్వొస్తున్నదిరా" ఒకరిమొగా లొకరుచూసుకుని ఏమీ తోచక సోమశేఖరం ముఖంలోకి చూచారు.

"ధైర్యం ఉంటే ముఖంమీదే అడిగెయ్యాలిగాని ...ఈ పిచ్చికమ్మ ఉత్తరాలెందుకురా" అన్నాడు సోమశేఖరం.

కవ్వున కేక పెట్టాడు రాజు. ఆఫీసరు పిలుస్తున్నాడంటేనే చలిజ్వరం వస్తుంది రాజుకు.

"పిల్లి మెడలో గంటకట్టే ఎలికెవత్రా నాతండ్రీ" అన్నాడు లింగం!

"అందుకనే నోరుమూసుకు కూచోండి. ఇలాంటి అవకతవక పనులు చేస్తే ఏం ఉపయోగం?"

"సరే! నీమీద యిదికొద్దీ అలాగని అనుకున్నాంగాని లేకపోతే కందకులేని దురద చేమకెందుకూ..." అన్నాడు లింగమూర్తి సత్యభామ పోజులో!

కొన్ని రోజులు గడిచాయి.

ఆనాడు ఆఫీసరుగారు ఉగ్రుడై నరసింహావతారం అప్పుడే ఎత్తినట్టుగా వచ్చారాఫీసుకు.

"ఓరీ హిరణ్యకశిపా" అన్నట్టు సోమశేఖరాన్ని పిలిపించారు. సోమశేఖరం ఠీవిగా నిలబడ్డాడు "ఏమిటన్నట్టు" ఆఫీసరు మొగంలోకి చూస్తూ.

ఆఫీసరుచేతులో టైపుచేయబడిన అయిదు అరఠావుల కాగితాలు కిటికీలోనుంచి వచ్చే గాలికి రెపరెపలాడుతున్నాయి.

"ఎన్నిరోజులు పట్టింది యిది రాయటానికి" అని ఇంగ్లీషులో గదమాయించాడు.

"ఏమిటిసార్" అన్నాడు సోమశేఖరం, అంతా అయోమయంగాఉండి......

"ఈ ఉత్తరం నువ్వేకదూ రాసింది?"

"కాదు" అన్నాడు విషయం కొంచెం అర్థంచేసుకుని.

"వాట్ కాదు! నువ్వు రాసింది చాలక పై అధికార్లకుకూడ కాపీలు పంపించావు కదూ!"

"నాకు తెలీదు. నాకెప్పుడూ అలాంటి ఉత్తరాలు రాసే అలవాటులేదు."

"అలా రాయటం ఎంత అవమానకరమో తెలుసుకోలేని బ్రూట్!......ఆల్ రైట్ సాయంత్రం ఆఫీసువదలగానే మాయింటివద్ద చూడు నన్ను."

"ఇళ్ళకువచ్చే అలవాటు నాకులేదు... ఏదయినా అడగాలంటే యిక్కడే అడగండి" అన్నాడు సోమశేఖరం.

"నీ చేతులారా నీ భవిష్యత్తు నాశనంచేసుకుంటున్నావ్. యింత పొగరు పనికిరాదు గవర్నమెంటుసర్వెంటుకి" అన్నారుఆఫీసరు సోమశేఖరం కళ్లల్లోకి నిలవచూపులు చూస్తూ.

"అది నాకు తెలుసుసార్."

"అన్నీ తెలిసీనా యిలాంటి తుచ్ఛపు పనులు చెయ్యడం!"

"నేనేమీ అలాంటివి చెయ్యలేదే!..."

"నేను యిడ్లీలో సాంబారేసుకుంటే నీకెందుకు? గోంగూర పచ్చడేసుకుంటే నీకెందుకు!...అవన్నీ పై అధికార్లకు కూడ తెలియపర్చడానికి బుద్ధి ఉండక్కర్లా!"

"ఆ ఉత్తరం నేను రాయలేదని మొదటే చెప్పాను"

"అయితే ఎవ్వరాశా రంటావ్"

"తెలీదు."

"తెలుసు!...నీకు తెలీకుండా జరగదు!"

"అలాగే అనుకోండి." అని విసురుగా బయటికి వచ్చేశాడు.

సోమశేఖరాన్ని చూసి అప్పుడే ఎదురుగా వస్తున్న లింగమూర్తి పక్కవాకిలిగుండా తప్పుకున్నాడు. లేకపోతే ఆకోపంలో పీక్త

(56-వ పేజీ చూడండి)



(15-వ పేజీ తరువాయి)

తప్పుడి పప్పుడి చేస్తాడేమోనని భయం.

అందరూ సోమశేఖరం చుట్టూ చేరి సంగ తేమిటో తెలుసుకుంటున్నారు.

"ఆ ఏముందీ? వాడిమీద ఎవరో ఆకాశ రామన్న ఉత్తరాలు రాశార్ట. నేను రాశా నని అనుమానం." అని సంగ్రహంగా చెప్పాడు. అతనికి తెలుసు ఆ ఉత్తరం వ్రాపించిదిలింగమూర్తేనని. చేసేదిఇంకొకరైనా అనుమానం తనమీదకే వస్తుందని కూడా తెలుసు.

తన కసలీ గుమాస్తా ఉద్యోగం ఇష్టం లేదు. ఆత్మాభిమానం చంపుకుని చీము నెత్తురు లేకుండా బ్రతకడం అలవాటు చేసుకుంటే ఈ ఉద్యోగం చెయ్యాలి. తనకు దీనికి ఉత్తర దక్షిణ ధ్రువాలకున్నంత తేడా. తన లాంటివాడి కిది కుదరని పని. ఈ ఆలోచన లతో ఉడుకెత్తిపోతూ కుర్చీలో చతికిల బడ్డాడు సోమశేఖరం.

"సార్! మేనేజరు పిలుస్తున్నాడు" అంటూ జవాను వచ్చాడు.

"వస్తార్లే ఫో అవతలికి" అని అరిచేప్పటికి వాడు ఎగిరి బల్లమీద పడబోయి తట్టుకుని వెళ్ళిపోయాడు గొణుక్కుంటూ. మెల్లిగా లేచివెళ్ళాడు సోమశేఖరం మేనేజరు గదికి.

"ఏమిటి శేఖరం యిందాకటి గలాటా!" అని ప్రశ్నించాడు మేనేజరు.

"రావు చెప్పలేదూ మీకు!"

"చెప్పాడనుకో!...చూడూ!...ఎంత పెద్దా నీకంటే పైఅధికార్లుకదా...అంత తలబిరుసుగా సమాధానం చెబితే వాళ్ళ కెలా ఉంటుందో ఊహించావా!" అదో ధోరణిలో అన్నాడు.

"నేను చెయ్యని పనిని చేశానని ఒప్పుకో మంటారా!"

"ఆయన కోపంలో అలాగన్నా డనుకో. అప్పటి కూరుకుంటే."

"నాకేనేమిటి కోపంలేంది!...మీరూ అలా అంటారని తెలుసు."

"నే నెందుకు చెబుతున్నానో విను... నీవూ పిల్లలుగలవాడివే గదూ!...మీ అబ్బాయి ఒకతప్పు చేస్తాడనుకో. నీకుకోపం వస్తుంది...వెర్రికోపం వస్తుంది...అప్పు డేంచేస్తావ్!" మేనేజరు ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఎంత కోపం వస్తేమాత్రం వాడి భవి ష్యత్తు నాశనం చెయ్యడానికి చూడంగా"

'నీమాట నిజమే! కాని...అలా చేశే వాళ్ళుకూడ లేకపోలేదు...ఇంతకూ చెప్పే దేమిటంటే నీవు ఎక్కడకువెళ్ళినా ఎక్కువ తక్కువ లనేవి అధికారహోదాల్లో తప్పవు ... నీది యువకరక్తంగనక అలా అనిపి స్తుంది...అంతే," ఒక నిట్టూర్పు విడిచి మళ్ళీ ప్రారంభించాడు.

"ఇంత సర్వీసు ఉన్నది నాకు. తల నెరి సింది. ఇంటికి వెళ్ళే కొడుకులు ఎంతో గౌర వంగా చూస్తారు. కాని... నేనే ఒక్కో సారి...పైవాళ్ళచేత తిట్లు తినాల్సి వస్తుం టుంది. అది నీకు తెలీని కొత్త విషయమేమీ కాదు."—ఆగాడు. ఫ్లాస్కులోని కాఫీ జవాను గ్లాసులో పోసిస్తే అందుకుని కొసిని చప్పరించాడు.

సోమశేఖరానికి మేనేజరు చెప్పి దానిలో సత్యం గోచరించింది. అయినా అంత వాత్సల్యంతో తనతో మాట్లా డతాడని అనుకోలేదు. అనేకసార్లు ఆయనతో కూడా తిరస్కారంగా, ఎంతో నిర్లక్ష్యంగా మాట్లాడాడు. తిరిగి చివాట్లు తిన్నాడు.

పశ్చాత్తాపమనేది ప్రతి మానవహృద యానికి సహజమనేది అతనికి బోధపడింది.

కాఫీ తాగడం పూర్తిచేసి "యిక వెళ్ళు" అన్నాడు.

"థేంక్యూ సార్" అని వెనక్కు తిరిగి కళ్ళనుంచి రాలబోతున్న అశ్రుబిందువుల్ని చేతిగుడ్డతో అద్దుకుంటూ వచ్చి తనకుర్చీలో కూర్చున్నాడు.

గతమంతా ఒక్కసారి కళ్ళముందు మెది లింది. ఎంతకష్టపడి పనిచేసినా అధికారుల దృష్టిలో అవకతవక గాకనుపి స్తేపడినశ్రమంతా వృధే! తనుఅయిదేళ్ళు ఉద్యోగంలేక నానా యాతనాపడ్డాడు. మంచికే వచ్చిందో చెడ్డకే వచ్చిందో ఈ నౌకరీ వచ్చింది. ఉద్యోగం వచ్చినప్పుడు అమ్మ నాన్నా పొరుపెట్టి సత్యనారాయణవ్రతం కూడ చేయించారు. మేనేజరు చెప్పినట్లు ఉద్యోగం అన్నతరు వాత ఎక్కువ తక్కువలు, హోదాల్లో తేడాలు ఉండితీర్తాయి. పైవాళ్ళ దబా యింపులు కిందివాళ్ళు పడుతూనే ఉండాలి. ఎదురుతిరిగితే తనకే ముప్పు!

ఇంతలో రాజు వచ్చాడు. "ఏమిట్రా మేనేజరు హితబోధ జేస్తున్నాడు," అన్నాడు నవ్వుతూ.

"చూశావురా, లింగమూర్తి ఎంతపని చేశాడో!"

"ఆపని చేసింది లింగమూర్తి కాదు నాయనా, ఆ రావుగాడేరా" అన్నా మెల్లిగా.

ఆ మాట వినగానే కుర్చీలోనుంచి లేచాడు పంజాబు పహిల్వానుపోజులో రావును నలిపి అవతల పారెయ్యాలన్నంత కోపంతో సోమశేఖరం.

"ఆగరా! ఆగు...మేమంతా యిందాకనే చివాట్లు పెట్టాం. వాడసలే సగం చచ్చి ఉన్నాడు. ఇంకా ఏం చంపుతావ్ కూర్చో"

"వాడు రాశాడని ఎలా తెలిసింది" అన్నాడు కూచుంటూ.

'మనమందరం ఆకాశరామన్న ఉత్తరం రాద్దామనుకోవటం మళ్ళీ ఉపసంహరించు కోవటం వాడు విన్నాడులా వుంది. ఇదివరకు నీమీదున్న కసికొద్దీ అలా రాసి పారేశాడు. అనుమానం నీమీదికే వస్తుందని తెలుసు వాడికి."

ఇంతలోకే "సార్! హెడ్ గుమాస్తా పిలుస్తున్నా"రంటూ ప్యూను వచ్చాడు! ★



PSHC.26

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasa